


# తాడూ బొంగరం

## శ్రీశ్రీ

రూపాయినోట్ల ఆకారంలో మార్పులేదు.

— వార్త శీర్షిక

ఉన్న మార్పంతా విలువలోనే.

* * *

వైశాల్యమువల్లనేమి, జనాభావల్లనేమి, నేటి విశాఖపట్టణం జిల్లా ఒక పరగణాఅని చెప్పవచ్చును.

ఇంత పెద్దజిల్లా, యింకొక్కటి మాత్రమే ఉత్తరప్రదేశ రాష్ట్రములో కాబోలు కలదు.

— "విజయప్రభ" సంపాదకీయం

బహుశా దాని పేరు "బహుశా"

కొందరు కాంగ్రెసువారే, శాసన సభ్యులే సేవా దళములను రజాకార్లవలె రంగాకార్లనున్నారట. ఇది ఎంత సిగ్గుచేటు!

— శ్రీ యన్. జి. రంగా

సిగ్గుచేటు కాదు; గర్వించదగ్గ విషయం. చరిత్రలో కాకపోతే కనీసం నిఘంటువులోఅయినా మన పేరెక్కుతుంది ప్రొఫెసర్ జీ!

* * *

గీతాపారాయణం, భీమాచెయ్యండి.

— కాంగ్రెసు ప్రచారం

పట్టాభాయీపై, సీతారామరాజ్యం స్థాపించడానికా?

దక్షిణాదిలో రాష్ట్రవిభజన చేసినట్టయితే ఉత్తరాదివారికి ఉపద్రవం.

— ఉపప్రధాని ఉవాచ.

కుంటిని కొడితే పళ్ళు రాలవని ఇకమీద ఎవరూ అనలేరు.

* * *

ఆగిపోయిన బహిష్టులు.

— "గృహలక్ష్మి"లో ఒక మందు ప్రకటన.

వ్యాపారం వ్యాపారమే! పత్రికల యోగ్యతలను ప్రకటనలనుబట్టి నిర్ణయించకూడదు.

* * *

ముఖ్యముగా ఆంధ్రులకు పప్పుదినుసులు అత్యవసరమగు భోజనపదార్థము.

— త్రిలిజ్జ

అయినా విశ్వపప్పు ఎక్కడా ఉడకడంలేదు.

* * *

అదో హంసగానం

— ఓ మద్రాసు మంత్రి.

ఇదో చీపురుకట్ట సరసం అన్నట్టు.


### ఏజంట్లు కావలెను

"ఆనందవాణి" పత్రికను కమీషనుపద్ధతి మీద విక్రయించడానికి మా ప్రతినిధులు లేని ప్రాంతాలలో ఏజెంట్లు కావలెను. ధరావత్తు కట్టగలిగినవారు ఇతర వ్యాపార షరతులకు ఈ దిగువచిరునామాకు వ్రాయవచ్చును.

మేనేజరు
"ఆనందవాణి"
12, తంబుచెట్టి వీధి
మద్రాసు - 1